
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

# మనం కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

గురువారం | 21 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9




## సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన కౌశిక్ రెడ్డి

ఇల్లందకుంట, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి బండమడుగు రహదారి వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గణపతితో కలిసి ప్రారంభించారు. అనంతరం కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో పురాతన దేవాలయం మరుగున పడిపోయిందని, ఈ ఆలయాన్ని మినీ యాదాద్రిగా ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రూపొందిస్తానన్నారు. ఆ సీతారాములు ఆశీస్సులతో ఇల్లందకుంటను టెంపుల్ సిటీగా మారుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సింగిల్ విండో చైర్మన్లు, వైస్ చైర్మన్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

### కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల, రాజస్వ మండల అధికారి కార్యాలయం, మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయాలను తనిఖీ చేసి మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ ఓటరు జాబితా సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమంలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు ఈ నెల 19వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి ఈనెల 28వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని, అక్టోబర్ 1వ తేదీన తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది 4వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. స్పష్టమైన జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గుర్తింపు పొందిన



రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ఏజెంట్ల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మండల తహసిల్దార్ భోజన్న, రాజస్వ మండల అధికారి కార్యాలయం డి ఏ ఓ జోత్స్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుర్ణుకమ్మి భూముల సర్వే నివేదిక ప్రభుత్వానికి పంపుటకు సిద్ధం చేయాలి

### 193సర్వే నెంబర్‌లో విస్తీర్ణం 1018ఎకరాల భూ సర్వే
### ఆరు దశాబ్దాల పెండింగ్ సమస్య పరిష్కారానికి మోక్షం
### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి,సెప్టెంబర్20(మనంప్రతినిధి)కుర్ణుకమ్మి భూముల సర్వే నివేదిక ప్రభుత్వానికి పంపుటకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం అంతర్గాం మండలంలోని రాయదండి గ్రామ శివారులో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కుర్ణుకమ్మి భూముల సర్వే పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుర్ణుకమ్మి భూముల సర్వే పూర్తవుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆజామాబాద్ ఇండస్ట్రీయల్ పేరుతో అప్పటి నిజాం ప్రభుత్వం





నామమాత్రపు ధరలకు సేకరించిన కుర్ణుకమ్మి భూములను ప్రభుత్వం సర్వే చేస్తుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఆసైన్ పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాయదండి గ్రామ శివారులో 193సర్వే నెంబర్ల పరిధిలో ఉన్న 1018 ఎకరాలను సెప్టెంబర్ 6నుంచి సెప్టెంబర్ 20వరకు సర్వే నిర్వహించి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఆరు దశాబ్దాల పెండింగ్ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపిస్తుందని, పారదర్శకంగా ప్రక్రియ పూర్తిచేసి అర్హులకు త్వరగా పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏడి సర్వే శ్రీనివాసులు, డిఐ గణపతి, సర్వేయర్ అశోక్, గిర్దావర్ రాజేందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన కౌషిక్‌రెడ్డి



జమ్మికుంట, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): గణేష్ నవరాత్రోత్సవాల సంద ర్భంగా పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి బుధవారం సందర్శించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి, జమ్మికుంటలో ఏర్పాటు చేసిన సుమారు 65 వినాయక మండపాలను బుధవారం ఆయన దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రతి మండపం వద్ద 5వేల రూపాయల చొప్పున మండపాల నిర్వహకులకు అందజేశారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని, ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మొదటి స్థానంలో నిలిపారన్నారు. పోలీస్, విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారుల సూచనలు పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని వినాయక మండపాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్నకోటి, కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారపల్లి బిక్షపతి, గాజుల భాస్కర్, శ్రీపతి నరేష్ గౌడ్, కల్వల దీప్తి కిషన్ రెడ్డి, దేశిని రాధా సదానందం, బిఆర్ఎస్ నాయకులు, వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీసులు సంసిద్ధంగా ఉండాలి

### రాజన్న జోన్ డిఐజి రమేష్‌నాయుడు



కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): విధినిర్వహణ సందర్భంగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సవాళ్లనైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు మానసికంగా, శారీరకంగా సంసిద్ధంగా ఉండాలని రాజన్న జోన్ డి.ఐ.జి, కె.రమేష్ నాయుడు అన్నారు. బుధవారం కరీంనగర్ లోని రూరల్ ఎసిపి కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎసిపి కరుణాకర్ రావు పుష్పగుచ్చాలు అందించి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎసిపి కార్యాలయంలోని వివిధ రకాల రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, ఆవరణను పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ రకాల ఆందోళనల సందర్భంగా పరిసర ప్రాంతాల్లోని పరిస్థితులను గమనించాలని చెప్పారు. వివిధ రకాల పని విభాగాల గురించి అడిగారు. పెండింగ్ కేసుల సంఖ్యను, అసాంఘిక కార్యకలాపాలను తగ్గించే దిశగా ఎప్పటికప్పుడు విచారణ చేపట్టేలా విధుల నిర్వహణ ఉండాలన్నారు. కరీంనగర్ పోలీసుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు, రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు, ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనా రెడ్డి(తిమ్మాపూర్), రవీందర్ (చొప్పదండి) , రాజ్ కుమార్ (మానకొండూర్) , ప్రదీప్ (కరీంనగర్ రూరల్) లతో పాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### ఎమ్మెల్యే రసమయి

### కరీంపేటలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

శంకరపట్నం, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో ఎంపిటిసి సభ్యులు గాండ్ల తిరుపతి, మానకొండూరు నియోజకవర్గ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు బొజ్జ రాజయ్యల ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలకిషన్ అంబేద్కర్ విగ్రహాని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్కరివాడు కాదు అందరివాడన్నారు. నేటి తరం యువతీయువకులు అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ పులికోట రమేష్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు, పొద్దుటూరి సంజీవరెడ్డి,మధుకర్ రెడ్డి, గుర్రాల తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ వనపర్తి మల్లయ్య, అంబేద్కర్ విగ్రహ దాత చౌడమల్ల వీరస్వామి,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, బిఆర్ఎస్ నాయకులు ఉమ్మెత్తల సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కరీంనగర్‌లో గడప గడపకు కాంగ్రెస్



కరీంనగర్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): విజయభేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్తున్నారు నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. బుధవారం నగరంలోని నలభై ఒకటవ డివిజన్ లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టి ఆరు గ్యారంటీలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలపై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని ముఖ్యంగా మహిళలు చాలా ఆనందంతో స్వాగతిస్తున్నార న్నారు. యువకులకు రైతులకు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా ఉన్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి గడపకు చేరే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ బాధ్యులు బాకారపు శ్రీధర్, జిలకర రమేష్, బింది శెట్టి రాజు, ఫిరోజ్ ఖాన్,ఎండి అహ్మద్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,పొరండ్ల రమేష్,కుర్ర పోచయ్య,షేక్ శేహెన్న,మెతుకు కాంతయ్య,చంద్రయ్య గౌడ్,మహమ్మద్ భారీ,షబానా మహమ్మద్,ఊరడి లత,ముల్కల కవిత,అన్నే జ్యోతి రెడ్డి, అష్రఫ్ ఖురేషి,స్వరూప,బాలబద్రి శంకర్,మహాలక్ష్మి, ఇమామ్, హనీఫ్, ముల్కల యోన,సోహెల్,శ్రీకర్,సాయి రామ్,రవీందర్ రావు, ఉప్పరి అజయ్,ఖలీల్,హేమంత్,కురిమిల్ల రమ, కమల, అనూష, అల్లావుద్దీన్, రాజమ్మ తది తరులు పాల్గొన్నారు.

# చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

### జూనియర్ సివిల్ జడ్జి అసదుల్లా షరీఫ్



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్ ): చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి అసదుల్లా షరీఫ్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాంగింగ్,గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. రాజ్యాంగం, దేశ చట్టాలపై అవగాహన పెంచుకుంటే సమాజంలో మంచి పౌరులుగా రాణించవచ్చన్నారు. బాధ్యతలు, హక్కులు మనకు తెలిసినప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని తెలుసుకొని వారి హక్కులను సాధించుకోవాలన్నారు.సమాజంలో జరుగతున్న మార్పులు గమనించి, చట్టాల ద్వారా అట్టడుగు స్థాయి వారికి న్యాయం కల్పించినప్పుడే సమాజ అభ్యున్నతి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్,మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ,న్యాయవాదులు రవి రాజ్, సుమలత, మల్లికార్జున్, సునీల్,ప్రిన్సిపాల్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# కరాటేతో ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణ అలవడుతుంది

### ఎస్సై సుధాకర్

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని ఇల్లంతకుంట ఎస్సై డి.సుధాకర్ అన్నారు. బుధవారం సాయంత్రం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్టినులకు కరాటే శిక్షణ ప్రారంభించారు. విద్యాశాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా విద్యార్థినుల కోసం నిర్వహించిన జ్వాలా కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలకు కరాటే నేర్చుకోవడం వల్ల పోకిరిల నుంచి తమకు తాము రక్షించుకోగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్, హెడ్ మాస్టర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ ఉద్యోగుల నిరసన



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి జేఏసి పిలుపు మేరకు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు బుధవారం ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ పరిపాలన అధికారికి అఖిల పక్షం నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. కలెక్టరేట్ జిల్లా సముదాయం ముందు ఆందోళన చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు అఖిలపక్షం నాయకులు తోడవడంతో పోలీసులు ఏర్పాటు చేసిన బారికెడ్లను దాటుకొని కలెక్టరేట్ లోపలికి చొచ్చుకెళ్లేందుకు అంగన్వాడీలు యత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు అంగన్వాడీలను, అఖిలపక్షం నాయకులను అడ్డుకొని, స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించట్లేదని అంగన్వాడి అఖిల పక్షం నాయకులు వాపోయారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తాము ఉద్యోగాలు పణంగా పెట్టి, రోడ్ల పైకి వచ్చి బతుకమ్మ ఆడి ఉద్యమంలో పాల్గొన్నామని వారు గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత కాంట్రాక్టు అనే పదమే ఉండదని చెప్పిన కేసిఆర్, అంగన్వాడి ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను ఎందుకు నెరవేర్చట్లేదని వారు ప్రశ్నించారు. తాళాలు పగలగొట్టి అంగన్వాడి సెంటర్లను ప్రభుత్వం నడిపిస్తుందని అనడాన్ని వారు దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలను రెగ్యులరైజ్ చేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని అఖిలపక్షం నాయకులు హెచ్చరించారు.

# మెడికల్ కార్డు పొందే అవకాశాన్ని మాజీ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

### టిజిబికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి



మంచిర్యాల, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): మెడికల్ కార్డు తీసుకోని సింగరేణి మాజీ ఉద్యోగులకు డిసెంబర్ 31వరకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించిన నేపథ్యంలో ఇదే చివరి అవకాశంగా భావించి దరఖాస్తులు చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదవి విరమణ తర్వాత వైద్యం కోసం మెడికల్ కార్డ్ గతం లో వివిధ కారణాలతో తీసుకోని కొందరు మాజీ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మెడికల్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీ వరకు చివరి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. సింగరేణిలో ఏ వేజ్ బోర్డ్ లో దిగిపోయినా కూడా 40 వేల రూపాయలు చెల్లించి, దరఖాస్తు చేసుకోవచ్చని , ఇప్పటికే కొంత మంది గతంలో పేర్కొన్న విధంగా 20 వేలు చెల్లించి హెల్త్ కార్డు తీసుకున్నారని వారు ఇంకా 20 వేలు చెల్లించాలన్నారు. గతంలో 5 లక్షల వరకే హెల్త్ కార్డు ద్వారా ట్రీట్ మెంట్ బయట కార్పొరేట్ ఆసుపత్రులలో ఇచ్చేవారని ఇపుడు 8 లక్షల వరకు ట్రీట్ మెంట్ ఇస్తారని, కొత్తవారు ఐతే 40 వేలు, పాత వారు మిగిలిన 20 వేలు చెల్లించి హెల్త్ కార్డు తీసుకోవాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం ఈ నెల 16న ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం తమ యూనియన్ తరపున ఆగస్ట్ లో ఇచ్చిన రిప్రజెంటేషన్ ప్రకారం ఇదే చివరి అవకాశం అని, కోల్ ఇండియాలో ఇచ్చిన ప్రకారం సింగరేణి మాజీ కార్మికులకు కూడా ఇస్తారని అన్నారు . రిటైర్ ,మెడికల్ అన్ ఫిట్,గోల్డెన్ హ్యాండ్ షేక్ ,చనిపోయిన తదితర కారణాలతో వివిధ రకాల వేజ్ బోర్డు కు సంబంధిన వారు ఎవరైనా దరఖాస్తు అన్నారు .పూర్తి వివరాలు తాము పనిచేసిన చోట గని లేదా డిపార్టుమెంటు , జిఎం.ఆఫీస్ లలో సంప్రదించి డబ్బులు కట్టాలని సూచించారు. ఇంకా ఎలాంటి సందేహాలు ,అనుమానాలు ఉన్నా లోకల్ గా ఉన్న తమ యూనియన్ నాయకులను కలుసుకుంటే వారు మీకు అవసరమైన సలహాలు ఇస్తారని అన్నారు . సింగరేణి ఇచ్చిన సర్క్యులర్ లో కొంచెం కన్ఫ్యూషన్ ఉన్నట్టు తనకు అనిపించిందని , అదేమిటంటే కేవలం 10 వ వేజ్ బోర్డు వాళ్ళకు మాత్రమె అవకాశం ఇచ్చారని తమకు ఇవ్వారా అని ఫోన్లు చేసారని , అది వాస్తవం కాదని ఏ వేజ్ బోర్డు లో దిగిపోయిన వారైన 40 వేల రూపాయలు కట్టి హెల్త్ కార్డు స్కీం లో చేరి కార్డు పొందవచ్చని క్లారిటీ ఇస్తున్నట్లు తెలిపారు. ఇంకో విషయం కూడా తన దృష్టికి ఈ సర్క్యులర్ లో వచ్చిందని హెల్త్ కార్డు 5 లక్షల నుంచి 8 లక్షల వరకు పెరిగినట్లు అందులో లేదని , ఈ విషయాన్నీ సి.పి.ఆర్.ఎం.ఎస్.సభ్యులను ,ఐ.ఆర్.జనరల్ మేనేజర్ లకు విన్నవిస్తే అవి కూడా కల్పిస్తామని చెప్పారని , కావున మాజీ ఉద్యోగులు హెల్త్ కార్డు ను పొందడానికి వచ్చిన ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించడమే నరేంద్ర మోదీ లక్ష్యం

### బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి



నస్పూర్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్)ః మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించడమే నరేంద్ర మోదీ లక్ష్యమని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి వర్క్ షాప్ లో జరిగిన గేట్ మీటింగ్ లో మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టడాన్ని హర్షిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి మహిళ కార్మికులతో కలిసి పాలాభిషేకం చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అని ఈ నిర్ణయం తో మహిళలకు ప్రజలకు సేవ చేయడానికి ఉన్నత అవకాశాలు వస్తాయని తెలిపారు. మహిళ బిల్లు తీసుకురావడానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ నాటకాలు అడి ఇప్పుడు మా వల్లే మహిళ బిల్లు ప్రవేశ పెట్టారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తమ పోరాటం వల్లే మహిళ బిల్లు అని చెప్పే కల్వకుంట్ల కవిత కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థుల్లో 33 శాతం ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు మహిళల పై గౌరవం లేదని కేవలం బీజేపీ పార్టీ మాత్రమే మహిళల అభ్యునతికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెరం రమేష్, మిట్టపల్లి మొగిలి, పులిషెట్టి వినోద్, సందీప్, రామ కృష్ణ, తిరుమల, చంద్రశేఖర్, ఆనంద్, శ్రీనివాస్, తిరుపతి, సత్రం రమేష్, కొండ వెంకటేష్, సిరికొండ రాజు, బద్రి శ్రీకాంత్, తరాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపాలను సందర్శించిన విహెచ్పి బృందం

కరీంనగర్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్)ః వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను విశ్వహిందూ పరిషత్ ప్రతినిధుల బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా నాయకులు మండపం వద్ద పూజలు నిర్వహించి మండపాల నిర్వాహకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగరంలోని ప్రథమ వినాయకుడు ఒకటో నెంబర్ పాత బజార్ లోని వినాయక మండపం వద్ద వారితో సమావేశం నిర్వహించి నిమజ్జనం సందర్భంగా కావలసిన వసతులు, లోటు పాట్లను అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని మంటపాల దగ్గరికి నిర్వాహకులతోని సమావేశాలు నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మండప నిర్వాహకులు తెలిపిన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారించే దిశగా చర్యలు తీసుకుంటామని, మున్సిపల్ అధికారులు, పోలీసు సిబ్బంది, ఉన్నతాధికారులతో మాట్లాడి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జనం రోజున అందరూ సహకరించాలని ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తేవాలని, అందుబాటులో ఉన్న పోలీస్ సిబ్బందికి కూడా సమాచారం ఇవ్వాలని సూచించారు. నగరంలో మూడు రోజులు అన్ని మండపాలను సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27 వ తేదీన సమయం మించిపోకుండా అందరూ వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గో రక్షక్ విభాగ్ ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, భజరంగ్దళ్ సంయోజక్ కనమల్ల శంకర్, నగర అధ్యక్షులు ఎనగంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్య కేసు నిందితుల అరెస్టు

### 24 గంటల్లోనే చేదించిన ఎన్టీపిసి పోలీసులు



గోదావరిఖని, నవంబర్ 20 (మనం న్యూస్): ఈ నెల 18న ఎన్ టి పి సి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మేకల లింగయ్య హత్య కేసు నిందితులను పోలీసులు 24 గంటల్లోపు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి రెమా రాజేశ్వరి హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆమె కథనం మేరకు.. కాజిపల్లి గ్రామానికి చెందిన మేకల లింగయ్య భూ వ్యాపారంలో స్థిరపడ్డాడు. అదే గ్రామానికి చెందిన మేకల కుమారస్వామి కూడా భూ వ్యాపారం, పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవాడు. లింగయ్య అతి కొద్ది సమయంలో ఎదగడాన్ని చూసి జీర్ణించుకోలేక అతని అడ్డు తొలగించాలని కుమారస్వామి హత్యకు పథకం పన్నాడు. కుమారస్వామి దగ్గర డ్రైవర్ గా పనిచేస్తున్న దర్మారపు అనిల్ కు ఈ విషయం తెలియజేసి, తనకు సహకరించాలని కోరాడు. ఆ తర్వాత తన సమీప బంధువైన కమాన్ పూర్ గ్రామానికి చెందిన కట్ల శంకర్ ను సంప్రదించి అతనికి కూడా విషయం తెలియజేసినాడు. తర్వాత అతని మిత్రుడు ప్రస్తుతం కరీంనగర్ లో ఉంటున్న విద్యాసాగర్ కు కూడా ఇందులో సహకరించవలసిందిగా కోరాడు. కుమారస్వామి కోరిక మేరకు లింగయ్యను హతమార్చడానికి వారు ముగ్గురు అంగీకరంచారు. అప్పటినుంచి మృతిని కదలికలపై నిఘా ఉంచి,ఈనెల 18న సాయంత్రం తన పెంపుడు కుక్కతో వాకింగ్ వెళ్ళిన లింగయ్యపై వేట కొడవళ్ళతో దాడి చేసి అతి కిరాతకంగా నరికి చంపారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు.హత్యలో పాల్గొన నిందితులను 24 గంటల్లోపు అరెస్టు చేసినట్లు సిపి వెల్లడించారు. హత్య కేసులో నిదితులను 24 గంటల్లో అరెస్టు చేసిన ఎన్టిపిసి పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఎన్ టి పి సి ఎస్ఐ జీవన్, అంతర్గాం ఎస్ఐ సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు.

### అవుట్ సోర్సింగ్ పేరిట మినిస్ట్రీయల్ స్టాఫ్ నియామకాన్ని నిరసిస్తూ...

# కదం తొక్కిన సింగరేణి మినిస్ట్రీయల్ ఉద్యోగులు

## నల్లబ్యాడ్జీలతో నిరసన, అధికారులకు వినతిపత్రాలు

మంచిర్యాల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):సింగరేణి హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నలుగురు ఔట్ సోర్సింగ్ కార్మికులను స్కిల్ లేబర్ కింద ఫైనాన్స్, మార్కెటింగ్, పర్చేస్ విభాగాల్లో రెండు సంవత్సరాలు పనిచేసేందుకు నిట్ ద్వారా తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో సింగరేణి మినిస్ట్రీయల్ ఉద్యోగులు కదం తొక్కారు. బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి తీవ్ర నిరసన తెలిపారు. అన్నిగనులు,డిపార్టుమెంటులలో అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. శ్రీరాంపూర్ ఏరియా లోని జి.ఎం.కార్యాలయం, ఎస్.ఆర్.పి.-1, ఎస్.ఆర్.పి.-3,ఆర్,కే- 5, ఆర్.కే- 7,ఆర్.కే.న్యూ టెక్ ,ఏరియ స్టోర్స్, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్, ఇందారం ఓపెన్ కాస్ట్,సి.ఎస్.పి. ల ఉద్యోగులు, భుపాలపల్లి ఏరియాలో కాకతీయ ఖని-1, కాకతీయ ఖని-8, కాకతీయ ఖని ఓపెన్ కాస్ట్, ఏరియా స్టోర్స్,మందమర్రి ఏరియాలో ఆర్.కే.-1ఏ,కే.కే.ఓ.సి.పి, రామగుండము ఏరియాలో వకీల్ పల్లి, బెల్లంపల్లి ఏరియ జనరల్ మేనేజర్ కార్యాలయం ఉద్యోగులు,సిక్కా నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డికి మెమొరాండం ఇచ్చారు. సింగరేణిలో మినిస్టీరియల్ స్టాఫ్ ను ( క్లరికల్ ) ఔట్సోర్సింగ్ హై స్కిల్ వేతనం తో హైదరాబాద్ సింగరేణి భవన్ ఆఫీసులో తీసుకోవడాన్ని, యాజమాన్యం చేస్తున్న ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు కె.వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్యలు యాజమాన్యాన్ని హెచ్చరించారు. యాజమాన్యం తక్షణమే ఈ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి సంస్థ లో పనిచేస్తున్న పెర్మనెంట్ అర్హులైన ఉద్యోగులను అంతర్గత రిక్రూట్మెంట్ ద్వారా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని , లేనట్లయితే



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ,ఏఐటీయూసీ నాయకత్వన భారీ ఉద్యమం తప్పదని అన్నారు. సింగరేణిలో అనేకమంది అనుభవజ్ఞులు ఉన్న కంపెనీకి ఈ విధంగా తీసుకోవడం సరైనది కాదన్నారు .ఇదివరలో సింగరేణి యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా సుమారు 800 మంది మినిస్ట్రియల్ స్టాఫ్ ను నియమించుకోవాలని ప్రయత్నం చేసిందని, దీనిని పసిగట్టిన సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ ఎట్టి పరిస్థితులలో ఈ విధానాన్ని రద్దు చేయాలనే ఉద్దేశంతో కొత్తగూడెం ధర్నా ఇతర పోరాటా లు నిర్వహించడం , తద్వారా జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆ ప్రయత్నాన్ని యాజమాన్యం విరమించుకుందని, మళ్లీ ఈ విధానాన్ని అమలు చేయాలని యాజమాన్యం ప్రయత్నిస్తుందని, దీనిని వెంటనే ఆపు చేయాలని లేకుంటే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో పాటు అన్ని సంఘాలను



కలుపుకొని భారీ ఎత్తున జాయింట్ పోరాటం ద్వారా దీనిని ఎదుర్కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా సిక్కా వైస్ ప్రెసిడెంట్ కన్నం సాంబయ్య , సిక్క రీజియన్ ఉపాధ్యక్షుడు ఉష్కే సమ్మయ్య, శిక్కా ఏరియా సెక్రెటరీ కోతి శ్రీధర్, సిక్క ఆర్గనైజింగ్ సెక్రటరీ సుద్దాల శ్రావణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుమారి నిర్మలాదేవి, ఇతర శ్రీరాంపూర్ ఏరియా గనులు మరియు ఓపెన్ కాస్ట్,స్టోర్స్ లకు చెందిన సిక్క ప్రతినిధులు అశోక్ కుమార్,క్రాంతి,కిరణ్ కుమార్, మదునయ్య, ఇస్మాయిల్, విజయకుమార్, బానేష్ ,మహేష్ ,తిరుపతి, ప్రభాకర్, ఏ.ఐ.టి.యు.సి . ఆర్కే 5 ఫిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగ రావు ,గొల్లపల్లి రామచందర్, ఓపెన్ కాస్ట శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా, ఏరియా ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు ఆర్కే 7 యందు, మోత్కూరి కొమరయ్య ఏరియా సహాయ కార్యదర్శి ఎస్ ఆర్ పి వన్, శ్రీరాంపూర్ ఏరియా ఫిట్ కార్యదర్శులు గునిగంటి నర్సింగ రావు ,సంఘం సదానందం, మురళి చౌదరి, దాడి రాజయ్య కామెర వేణు ,మోహన్ రెడ్డి ,బద్రి బుచ్చయ్య, బేర రవీందర్ , ఆకుల లక్ష్మణ్, సదానందం వర్క్ షాప్, నవీన్ రెడ్డి, ఏరియాలోని అన్ని కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి విస్తృతంగా ఏర్పాట్లు

### పెద్దపల్లి సీఐ అనిల్‌కుమార్



పెద్దపల్లి, సెప్టెంబర్ 20(మనం ప్రతినిధి): గణేష్ నవరాత్రి ఉత్సవాల అనంతరం నిమజ్జనం చేసేందుకు విస్త ృతంగా ఏర్పాట్లు చేస్తున్నామని పెద్దపల్లి సీఐ అనిల్‌కు మార్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి అయ్యప్ప ఆలయం నుండి అమర్‌నగర్, మసీద్, జెండా చౌరస్తా వరకు అధికారులతో కలిసి రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. నిమజ్జనం సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, పెద్దపల్లి ఎస్సై మహేందర్‌యాదవ్, విద్యుత్‌శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## నేనేడు 21న 8వాహనాల వేలం నిర్వహణ

### ఎక్సైజ్ శాఖ సిఐ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి, సెప్టెంబర్ 20(మనం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని బండారికుంట ఎక్సైజ్ స్టేషన్‌లో 21వ తేది గురువారం 8వాహనాలను వేలం వేస్తున్నామని ఎక్సైజ్ శాఖ సిఐ ఎం. శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గుడుంబా నేరం క్రింద పట్టుబడిన 8వాహనాలను వేలం వేస్తున్నామని, ఆసక్తిగలవారు గురువారం ఉదయం 10.30గంటలకు స్థానిక బండారికుంటలోని ఎక్సైజ్ స్టేషన్ వద్దకు హాజరుకావాలని తెలిపారు. వేలం వేసే 8వాహనాలలో ఒక అటో, రెండు హీరోహోండా స్పెండర్, ఒక హీరో హోండా ప్యాషన్ ప్రో, 3టీవిఎస్ ఎక్సెల్ ఎస్, ఒక బజాజ్ సిటి-100 వాహనాలు ఉన్నాయని, అసక్తిగలవారు వేలంలో పాల్గొనాలని ఎం. శ్రీనివాస్ ఆప్రకటలో తెలిపారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): విద్యాశాఖలోని సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి ఆంజనేయులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ సమగ్రశిక్ష ఉద్యోగులు చేపడుతోన్న రిలే నిరాహార దీక్షలు బుధవారంతో 20 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.

**మద్దతు తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు:**

గత 20 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఎల్ ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు కె.భద్రు నాయక్, రవీందర్ రెడ్డి, నాగభూషణం, వెంకటరమణలు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణమే పరిష్కరించాలని కోరారు. మెప్మా, సెర్ప్, ఆర్టీసీ, జూనియర్ లెక్చరర్స్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలను ఏ విధంగా రెగ్యులర్ చేశారో అదేవిధంగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీల జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి గుండా రాజిరెడ్డి, ఎంఐఎస్ జిల్లా అధ్యక్షురాలు వైద్య దీప్తి, మంగ, విజయలక్ష్మి, మంజుల, అర్చన, శ్రీవాణి, రజిత, చక్రపాణి, శ్రీనివాస్, కనుకుల రమేష్,మహేందర్, రమేష్,రాజు, శ్రీనివాస్,అశోక్,సత్యం, నాగరాజు, మధు, రవిబాబు, రమేష్, మహేష్, శ్రీనివాస్, మహిళా ఉద్యోగులు పద్మ, రజిత, స్వప్న,కళావతి,అనిత, రాజేశ్వరి అన్ని మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు అధ్వర్యంలో బుధవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభేరీ సభలో అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి,పీసీసీ సభ్యులు నూకల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభయహస్తం కింద గ్యారెంటీ కార్డులో పేర్కొన్న పథకాలు అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు లాడెన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ, భూమేష్ ,యువజన నాయకులు పల్లె దినేష్,శ్రీకాంత్,రామ్ సాయి, అనిరుద్,అనిల్, రాజేష్ నవీన్,నియోజకవర్గ సోషల్ మీడియా కో అర్డినేటర్ రెవెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

వీణవంక-సెప్టెంబర్ 20(మనం న్యూస్): నేతన్నల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం కోర్కల్ గ్రామ ఇంచార్జి అడిగొప్పుల సత్యనారాయణ అన్నారు. బుధవారం సంఘం 51వ వార్షిక,58వ సర్వసభ్య సమావేశం సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేనేత జౌళిశాఖ సహాయఅభివృద్ధి అధికారి శాంత హాజరయ్యారు. చేనేత సంఘ 2022-23 ఆర్థికసంవత్సర క్రయ విక్రయాల, లాభనష్టాల నివేధికను సత్యనారాయణ చదివి వినిపించారు రాష్ట్రప్రభుత్వం నేతన్నల సంక్షేమం కొరకు కోట్లాది రూపాయలు వెచ్చించి చేనేత మిత్ర పథకం,భీమా , పావలావడ్డీ పథకం అమలు చేస్తుందని అన్నారు. సభ్యుల అందరి సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి టిసి ఆనందం రాజమల్లయ్య, సంఘం సభ్యులు ఆరుగొండ మనోహర్, పరికిపండ్ల సదానందం,దాసరి సుశీల, మల్లయ్య, చంద్రయ్య, దాసరి శ్రీనివాస్, లక్ష్మయ్య, ప్రసాద్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద అన్నదానం

## మండప నిర్వాహకులు బాల్త ప్రశాంత్



పెద్దపల్లి, సెప్టెంబర్ 20(మనం ప్రతినిధి): గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా బుధవారం సుభాష్‌నగర్‌లోని గణేష్ మండపం వద్ద బాల్త ప్రశాంత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ మండపం వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బాల్త ప్రవీణ్, జక్కం సురేష్, అడ్వకేట్ కరుణాకర్, మహేష్, లక్ష్మణ్, పెద్దసాయి, చిన్నసాయి, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం




రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): స్థానిక రాజీవ్ చౌక్‌లో బుధవారం బెల్లంపల్లి ఏసిపి సదయ్య, మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి తెలిపారు. వాహనాలకు నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. స్మార్ట్ ఫోన్ ఉపయోగించేవారు సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, యువత ఎక్కువగా గంజాయి బానిసలు అవుతున్నారన్నారు. వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు వారి వారి ప్రాంతాల్లో గంజాయి సేవిస్తూ కనిపిస్తే వెంటనే స్థానిక ఎస్సై కి సమాచారం అందించాలని,అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఎస్ఐలు,స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూంల కోసం

# సిపిఎం ఆందోళన

**- గుడిసెలు వేసేందుకు యత్నించిన ప్రజలు**

**- భగ్నం చేసిన పోలీసులు**

సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): అర్హులైన వారందరికీ తక్షణమే డబుల్ బెడ్ రూంలు అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ ఆధ్వర్యంలో ప్రజలు పెద్దూరు డబుల్ బెడ్ రూంల పక్కన ప్రభుత్వం ఏర్పాటు చేస్తోన్న వెంచర్‌లో గుడిసెలు వేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం వారందరినీ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ , జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్ , నక్క దేవదాస్ , గోవిందు లక్ష్మణ్ , కంది మల్లేశం , స్వప్న , లావణ్య , బెజిగం సురేష్ , మోర తిరుపతి , చంద్రకాంత్ , బాబు శ్రీనాథ్ , కవిత తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శ



మంథని, సెప్టెంబర్ 20 మనం న్యూస్ : మంథని మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన జాబు రాజక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వెదురు ఉత్పత్తులు

## వాడడంతో కాలుష్యం నివారణ

వీణవంక-సెప్టెంబర్ 20(మనం న్యూస్): వెదురు ఉత్పత్తులు వాడడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చునని వీణవంక గ్రామ సర్పంచ్ నీలకుమారస్వామి. అన్నారు. బుధవారం ప్రపంచవెదురు బొంగుల దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో మేదరి కులస్తులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కుమారస్వామి, వైస్ ఎంపీపీ లత శ్రీనివాస్ లు హాజరై మాట్లాడారు. మేదరికులస్తులు వెదురుబొంగులతో బతుకమ్మను పేర్చడానికి షిబ్బిలు,చాటలు,బుట్టలు తదితర వస్తువులను తయారు చేసి వారి జీవనాన్ని సాగిస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రప్రభుత్వము ఇటీవల బీసీ సంక్షేమకోసం బీసీ బంధు పథకాన్ని తీసుకురావడంతో వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అర్హులైన కులస్తులందరికి ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి సహాయంతో బీసీ బంధు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారికి పించన్ కూడా ఇప్పిస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్‌రెడ్డికి తమ మద్దుతు ఉంటుందని మేదర్లు తెలిపారు. అనంతరం సర్పంచ్,వైస్ ఎంపీపీ లను మేదరి సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కూచనపల్లి కుమారస్వామి, గణేష్‌కుమార్, వెంకటేష్, వెంకటేశ్వర్లు, సాంబయ్య, హరిప్రసాద్, వినోద్,రాజు, సర్వేశం, సాయి, సాంబయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించిన ఎంఇవో



జమ్మికుంట, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీలను మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సదానందంతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో మండలంలోని జెడ్పిహెచ్ఎస్ వావిలాల, కొత్తపల్లి, కోరపల్లి, జమ్మికుంటలోని బాలికల పాఠశాల, సోషల్ వెల్ఫేర్ పాఠశాల, మడిపల్లి, సెయింట్ థామస్ పాఠశాలలకు చెందిన దాదాపు 360 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు క్రీడా సమాఖ్య కన్వీనర్ బి.రేణుక తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమలత, బాపూరపు శేఖర్, సత్యనారాయణ, శ్రీను, కేజీబీవీ ఉమ, సుమన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

## ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొమురయ్య

చిగురుమామిడి, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు జరుగుతున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాంబారి కొమురయ్య డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో బిల్లు తీసుకురాకపోతే కేంద్రం మీద తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మాదిగలను నమ్మించి మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ఆటలు సాగవని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంటు ద్వారా చట్టబద్ధత కల్పించే ప్రక్రియను జాప్యం చేయడం ద్వారా రిజర్వేషన్లను గత 75 ఏళ్లుగా ఏకపక్షంగా దోచుకుంటున్న దోపిడిదారులకు బిజెపి కొమ్ముగాస్తుందన్నారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన బిజెపి ప్రస్తుతం సంపూర్ణ మెజారిటీతో



కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఎందుకు పార్లమెంటు బిల్లు పెట్టడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు నెలల క్రితం ప్రధానమంత్రి వరంగల్ లో స్వయంగా హామీ ఇచ్చిన నేటికి కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమని అన్నారు. ప్రధానమంత్రి ఇచ్చిన మాటకే విలువ లేకపోతే ఈ దేశాన్ని పాలించే నైతిక అర్హత బిజెపికి లేదని అన్నారు. ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు హైదరాబాదులో ఉన్న అమిత్ షా ఎస్సీ వర్గీకరణ మీద మాట్లాడకుండా వెళ్లిపోవడం మాదిగల హృదయాలను తీవ్రంగా గాయపరిచిందని కొమురయ్య పేర్కొన్నారు. సిడబ్ల్యుసిలో ఎస్సీ వర్గీకరణ మీద తీర్మానం చేయకుండా కాంగ్రెస్ మరోసారి మాదిగల పట్ల వ్యతిరేకతను చాటుకుందని విమర్శించారు. కేవలం మాదిగల ఓట్ల కోసం ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని చేర్చారే తప్ప, కాంగ్రెస్‌కు నిజమైన చిత్తశుద్ధి లేదన్నారు. మాదిగల ఓట్ల కోసం చేసే కపట రాజకీయాలు ఇకపై సాగవని అన్నారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బెజ్జంకి అంజయ్య, నాయకులు గడ్డం నాగరాజు,చిట్టెల కిష్టయ్య, గడ్డం అనిల్ కుమార్, మైలారపు చంద్రయ్య, జిల్లెల నాంపెల్లి,దర్శనం నల్లగొండ స్వామి, దర్శనం సారయ్య, గడ్డం శంకరయ్య,దర్శనం సంపత్, గడ్డం అంజయ్య,గడ్డం నిరంజన్,దర్శనం నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

### ఎంపిపి శ్రీలత



కొత్తపల్లి, సెప్టెంబర్ 20 ( మనం న్యూస్): అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కన్న బంగారు తెలంగాణ కలలను సాకారం చేయాలని ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ అన్నారు. కొత్తపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కెసిఆర్ ప్రవేశపెడుతున్నారని, వాటిని ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. అనంతరం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ. పి.డి శ్రీలత, అడిషనల్ డిఆర్డిఓ సంధ్యారాణి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తిరుపతి నాయక్, మంద రమేష్, పట్టెం శారద లక్ష్మీనారాయణ, పండుగ గంగవ్వ నరసయ్య, సర్పంచులు జింక సంపత్, కడారి శాంత శ్రీనివాస్, ఏపివో స్పందన, ఏఈలు, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



చిగురుమామిడి, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): మండలంలోని రేకొండ, కొండాపూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు బుధవారం ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామానికి చెందిన ఇస్కిల్ల అనిల్ కుమార్ 40వేల రూపాయలు, రేకొండ గ్రామానికి చెందిన కండె వెంకటరాజం 11వేల రూపాయల విలువైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, సోషల్ మీడియా సమన్వయకర్త బొట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 20(మనం న్యూస్): జర్నలిస్ట్ లకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. పట్టణంలో నూతన ప్రెస్ క్లబ్ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురా వడం లో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. సమాజాన్ని చైతన్యపర్చడంలో మీడియా పాత్రికేయుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. సత్యానికి దూరం ఉండకుండా నిజాలను మాత్రమే ప్రజలకు తెలియజేయాలన్నారు. సమాజంలో సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి జర్నలిస్టులు కృషి చేయాలే కాని నాయకులపై బురదజల్లే వార్తలు రాయకుండా మంచి వార్తలు రాయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య మాట్లాడుతూ మారు తున్న కాలానికి అనుగుణంగా విలేకరులు సాంకేతికతతో ముందుకు సాగాలని సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వలాభం ఆశించకుండా సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాత్రికేయుడు తన కలంతో పోరాడి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషి స్తున్నారని కొనియాడారు. జడ్పిటిసి సభ్యులు ముత్తె సత్తయ్య మాట్లాడుతూ గడిచిన కొన్ని సంవత్సరాలలో విలేకరులకు ఒక ప్రత్యేకమైన అడ్డ లేకపోవడంతో ప్రెస్ మీట్ కార్యక్రమాలకు పార్టీలకు, సంఘాలకు ఆటంకం తలెత్తిందన్నారు. ప్రెస్ క్లబ్ భవన ఏర్పాటుతో ఈ సమస్యకు పరిష్కారం దొరికిందన్నారు. సీఐ ఆర్ కృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాత్రికేయ వృత్తి నాలుగో స్తంభమని, ప్రజా సమస్యల పరిష్కారంలో వీరు చేస్తున్న సేవలు మరువలేనివి అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ మా ట్లాడుతూ జర్నలిస్ట్ లు సమాజహితం కోసం పని చేస్తారని, ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రాఘవేంద్ర రావు, ఎంపిడిఓ నాగేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, జైలర్ స్వామి, ఏ ఓ ప్రభాకర్ రెడ్డి, బీ ఆర్ ఎస్ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మండలాధ్యక్షుడు చుంచు చిన్నయ్య, ఉపాధ్యక్షుడు అంకతి రమేష్, సర్పంచ్ లు గోళ్ళ రవీందర్, రాగుల రాజేశం, కౌన్సిలర్స్ మెట్టు కళ్యాణి రాజు,సురేష్ నాయక్,పలు ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు,అధికారులు, అనాధికారులు,పలు కుల సంఘాల నాయకులు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకు వేణుగోపాల్, గౌరవ అధ్యక్షుడు కొండపర్తి ప్రసన్న ,ప్రధాన సలహాదారు చీకటి తిరుపతి, తిరుమలేష్, సొడం రాజు, సందీప్, నోవా, భానుచందర్, కోశాధికారి సందీప్ యాదవ్, సలహాదారుడు వేణుగోపాల్, ప్రచార కార్యదర్శులు కాదిర్, రమేష్, షాహిద్, పాత్రికేయులు నంది తిరుపతి, సతీష్, సుధాకర్, మధు, సత్యం, అంజలి, వెంకటేష్, మహేష్ , షాకీబ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రసమయికి ఘన సన్మానం

శంకరపట్నం, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): శంకరపట్నం మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రసమయిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీర స్వామి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహి పాల్, ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సిరి రవి, మండల అధ్యక్షుడు చౌడమల్ల సంపత్, సంఘం జిల్లా, మండల నాయకులు కేదారి రెడ్డి, గాజుల స్వామి, మొలుగురి రమేష్, దేవునూరి రవీందర్, బొంగోని కుమార్, రాములు, తిరుపతి, ప్రసాద్, అనిల్, సురేష్, వెంకటేష్, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధిలో యువ ఉద్యోగుల పాత్ర గొప్పది



నస్పూర్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): సింగరేణి సంస్థ అభివృద్ధిలో యువ ఉద్యోగుల పాత్ర గొప్పదని శ్రీరాంపూర్ జీఎం సంజీవ రెడ్డి తెలిపారు. బుధవారం ఏరియాలో కారుణ్య నియామకం పొందిన యువతీ, యువకులకు నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కారుణ్యాయ నియామకాల ద్వారా సింగరేణి సంస్థ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. దక్షిణ భారతదేశంలోని సింగరేణి సంస్థ దేశానికే తలమానికంగా ఉందన్నారు. యువత గైర్హాజరు కాకుండా ఉద్యోగం క్రమశిక్షణతో చేసుకోవాలన్నారు. ఉద్యోగంలో నైపుణ్యాన్ని పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, సీనియర్ ఉద్యోగుల సలహాలు సూచనలు తీసుకుని ప్రమాద రహిత సింగరేణిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, డిజిఎం అరవింద రావు, సీనియర్ పిఓ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపిపి రమణారెడ్డితో కలిసి బుధవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూనబోయిన భాగ్యలక్ష్మి బాలరాజు, ఎంపీటీసీ సభ్యులు ఒగ్గు నర్సయ్య, పాక్స్ చైర్మన్ రోండ్ల తిరుపతి రెడ్డి, ఉపసర్పంచ్ సాదులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు కునబోయిన రఘు, మైనార్టీ అధ్యక్షులు ఉస్మాన్, వార్డు సభ్యులు అనంతగిరి భాస్కర్, కో-ఆప్షన్ సభ్యులు బాలయ్య, మహేందర్, మామిడి తిరుపతి , పుష్పలత రవీందర్ రెడ్డి, ప్రభాకర్, నాయకులు జనార్ధన్, నాగరాజు, రాజేశం, పరశురాం, కళ్యాణ్, నరసయ్య, మల్లయ్య, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



## ఇతర కులస్థులకు ఉచిత కరెంట్ వెనక్కి తీసుకోవాలి

### సెలూన్ రంగంలో ఇతరులను ప్రోత్సహించడం సరికాదు

### నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పరమేష్

పెద్దపల్లి, సెప్టెంబర్ 20(మనం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఇతర కులస్థులను ఉచిత కరెంట్ వెనక్కి తీసుకోవాలని, సెలూన్ రంగంలో ఇతర కులస్తులను ప్రోత్సహించడం సరికాదని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సూత్రపు పరమేష్ డిమాండ్ చేశారు. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు పరుస్తున్న నాయి బ్రాహ్మణులు, రజకుల షాపులకు ఇచ్చే 250యూనిట్లు ఉచిత కరెంటును రాష్ట్ర రాజధానిలో ఇతర మతస్తులు నడిపించే దోబీ ఘాట్లు, సెలూన్లకు కూడా ఉచిత కరెంటు పథకాన్ని వర్తింప జేయడం నాయి బ్రాహ్మణులు, రజకుల పొట్ట కొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పుకునే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడడం శోచనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులు ఒక్కతాటిపైకి వచ్చి కుల ఐక్యతను చాటి మన సమస్యలను పరిష్కరించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మన కులవృత్తిని కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు. సెలూన్, దొభి ఘాట్ల నిర్వహణలో ఇతర కుల, మతస్థులు చేయకుండా ఉచిత కరెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా షాపులు బంద్ చేసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# రసమయి నోరు అదుపులో పెట్టుకో

### కవ్వంపల్లిని విమర్శిస్తే ఊరుకునేది లేదు

### జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకన్న



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 (మనం న్యూస్)ః ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యానారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుల వెంకన్న హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నుస్తులాపూర్ లోజరిగిన బహిరంగ సభలో రసమయి కవ్వంపల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. గత పదేళ్లుగా ఎమ్మెల్యేగా వ్యవహరిస్తూ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. రసమయి నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, ప్రజల నుంచి వస్తోన్న వ్యతిరేకతను తట్టుకోలేక మతిభ్రమించిన వ్యాఖ్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే స్థాయిని మరిచి ఆ పదవిని కించపరిచే రీతిలో వ్యాఖ్యలకు పాల్పడడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని వెంకన్న పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తోన్న వ్యతిరేకత వల్ల ఓటమి భయం పట్టుకున్న బాలకిషన్ అర్థం పర్థం లేని వ్యాఖ్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇక ముందు తమ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో తిరుగనీయబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసే ఐలయ్య, పెద్ద లింగాపూర్ ఎంపీటీసీ సభ్యులు కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్, జిల్లా కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు పాశం రాజేందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రజు సంతోష్, పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రమేష్ ,శ్రీనివాస్ రెడ్డి,చంద్రమౌళి, అంజయ్య అనిల్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



## 59 జీవోను సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 20 (మనం న్యూస్)ః ప్రభుత్వ భూముల్లో నివాసం ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న వారికి ప్రభుత్వ ఉత్తర్వులు 59 ప్రకారం భూముల క్రమబద్ధీకరణ చేస్తోన్న నేపథ్యంలో, ఈ అవకాశాన్ని అర్హత గల వారు సద్వినియోగం చేసుకొని యాజమాన్య హక్కు పొందాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న జి.ఓ. నం.59 కింద అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణ విచారణ సర్వేను ప్రత్యేక అధికారి కె. చిన్నయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు దరఖాస్తు చేసుకొని నోటీసు పొందిన వారు ప్రభుత్వం నిర్ణయించిన రుసుము చెల్లించి పట్టా పొందాలని తెలిపారు. సామాన్యులకు అందుబాటు ధరలో ప్రభుత్వ ఉత్తర్వులు 59 ప్రకారం రుసుము నిర్ణయించడం జరిగిందని, ఇది ప్రజలకు సువర్ణ అవకాశం అని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు హరికృష్ణ

మంచిర్యాల, సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) : పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారిని ఉద్యోగాల్లో పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సుధమల్ల హరికృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు పారిశుద్ధ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలోని అన్ని విభాగాల్లో సుమారు 900 కార్మికులకు పైగా పనిచేస్తున్నారని అన్నారు.గత పాతిక సంవసత్సరాలుగా శానిటేషన్, వాటర్ సప్లై ,ఎలక్ట్రీషియన్,కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న వారిని పర్మినెంట్ చేయడం లేదని ,సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని అన్నారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని , వారిని పర్మనెంట్ చేసేటంతవరకు కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని కోరారు .విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు ఐదు లక్షల ప్రమాద భీమా పరిహారం ఇవ్వాలని, ఈ.ఫి.ఎఫ్ మరియు ఈ.సి.ఐ లను అన్ని మున్సిపాలిటి లకు వర్తింప చేయాలని ఎచ్.ఆర్ .పాలసీ ఇంక్రిమెంట్, ప్రభుత్వ వ్యక్తీ గత సెలవులను వర్తింప చేయాలని కోరారు . ఈ మేరకు మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ కు వినతి పత్రం సమర్పించి ప్రభుత్వానికి ఆ లేఖను పంపవలసిందిగా కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఎం.నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యాల వెంకటి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.శ్రీనివాస్, సురేష్ ,శంకర్ ,సుజాత ,ఎం.డి.సాదిక్ ,జ్యోతి ,సంపత్ మధు మరియు కార్మికులు పాల్గొన్నారు.



## జాతీయ షూటింగ్ పోటీలకు ఎంపికైన

## మహిళా కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ



కొమురంభీమ్ ఆసిఫాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్)ః జిల్లాలోని కౌటాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న బి.స్రవంతి జాతీయస్థాయి షూటింగ్ పోటీలకు ఎన్నికైన సందర్భంగా ఎస్పీ కె.సురేష్ కుమార్ అభినందించారు. ఈ సందర్భగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్రవంతికి పూల మొక్క అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఫిస్టల్ షూటింగ్ పోటీల్లో పాల్గొన్న స్రవంతి, సౌత్ జోన్‌లో 25 మీటర్ల విభాగంలో 4వ స్థానంలో నిలిచి జాతీయ పోటీలకు ఎంపికైంది.

## సీజనల్ వ్యాధుల పట్ల హెల్త్ క్యాంప్

## నిర్వహించిన ప్రభుత్వ వైద్యాధికారి అమరేందర్



ముత్తారం,సెప్టెంబర్ 20 మనం న్యూస్ ః ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో సీజనల్ వాధులు ప్రభలుతున్న ధృశ్య బుధవారం ముత్తారం ప్రభుత్వ వైద్య అధికారి అమరేందర్, హోమియో వైద్యాధికారి శ్రీవాణిలో కలిసి సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న ధృశ్య మెగా హెల్త్ క్యాంపు నిర్వహించి 105 మందికి ఓపి పరీక్షలు నిర్వహించగా కొందరికి బాడీ పెన్స్ జాయింట్ పెన్స్ జలుబు దగ్గు ఉండగా జ్వరాలు ఉన్నవారికి బ్లడ్ ఛాంపిల్స్ కలెక్ట్ చేసి టి హబ్ పెద్దపల్లికి పంపుతూ మందులు పంపిణీ చేశారు. అవసరం అయిన వారికి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకు పంపించి గ్లూకోజులు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ,ఎంఎల్‌హెచ్‌పి దీప్తి లావణ్య,లలిత,ల్యాబ్ టెక్నీషియన్ అనిల్,సూపర్వైజర్ వీరేష్,పశుల శ్రీనివాస్, ఎఎన్ఎంలు రమా,ఆశాలు,ఉయ్యాల రజిత,శశి,జ్యోతి సుజాత పాల్గొన్నారు.



## సర్పంచ్ దంపతులకు సన్మానం

రామగిరి,సెప్టెంబర్ 20 మనం న్యూస్ ః రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో పల్లె వాడ వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జక్కుల శ్రీనివాస్,మండల శంకర్,ఈరవేన అనిల్ కుమార్,కట్టేకొల మని,మేకల రమేష్,మేకల రాంచందర్,మేడగొండ రవి, మహేష్, కొమురయ్య, తిరుపతి,సిరిపురం రాకేష్,గేల్లు శేఖర్,ఎలుక గట్టయ్య, మండల దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## జనసేవ క్రీయశీలక సభ్యత్వం కిట్లా పంపిణీ



మంథని,సెప్టెంబర్ 20 మనం న్యూస్ ః మంథని నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రీయశీలక సభ్యత్వం పొందిన జనసేన పొందిన జనసేన పార్టీ కార్యకర్తలకీ మంథని నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మాయ రమేష్ చేతుల మీదుగా నాయకులకు,కార్యకర్తలకు కిట్లను అందించారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి జన సైనికునికి ఐదు లక్షల ప్రమాద బీమా బాండ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో జనసేన పార్టీ పోటీ చేస్తున్నదని పార్టీని మరింత ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈరవేన ఓం ప్రకాస్,జనగాం పవన్,మేకల శ్రావణ్, రంజిత్,ప్రణయ్‌రెడ్డి,శివ ప్రసాద్,వంశీ,అభిషేక్,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత

### సుల్తానాబాద్ ఎంపిపి బాలాజీరావు




సుల్తానాబాద్,సెప్టెంబర్ 20 మనం న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని సుల్తానాబాద్ ఎంపిపి బాలాజీరావు అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో భాగంగా (స్వచ్ఛ్ భారత్) సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు ,ఎస్సే రైటింగ్,డ్రాయింగ్,మహిళలకు ముగ్గుల పోటీలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి బాలాజీరావు,ఎంపిడిఓ శశికళ హాజరై స్వచ్ భారత్ ఆవశ్యకతను, పరిసరాల పరిశుభ్రతను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మండల రమేష్,ఎంపిఓ ఫయాజ్, కార్యదర్శి కనుకరాజ్,ప్రధానోపాధ్యాయులు బషీర్,ఎస్ఎంసి చైర్మన్ ఆర్ మల్లయ్య,మహిళ సంఘాల నాయకులు,ఆశావర్కర్లు,అంగన్వాడి టీచర్లు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## జ్వరంతో బాధపడుతూ విద్యార్థి మృతి



ముత్తారం,సెప్టెంబర్ 20 మనం న్యూస్ : ముత్తారం మండలం మైదంబండకు చెందిన ఎర్రం సంతోష్ 16 గత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు.గత నాలుగు రోజుల నుంచి తీవ్ర జ్వరంతో బాధపడుతూ రక్త కణాలు తగ్గడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం చనిపోయినట్లు స్థానికులు తెలిపారు.

## ముగిసిన ఎస్‌జిఏఫ్ అథ్లెటిక్స్ క్రీడాపోటీలు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 20 మనం న్యూస్ : సుల్తానాబాద్ జూనియర్ కళాశాల మైదానంలో ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ సుల్తానాబాద్ మండలం క్రీడాపోటీలు బుధవారం తో ముగిశాయి. అండర్ 14,17 బాల బాలికల విభాగంలో పరుగు పందెం,డి స్కస్ త్రో,షాట్,లాంగ్ .జంప్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్ అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు,ప్రభాకర్‌రావు,మండల ఎస్ఎఫ్ సెక్రటరీ దాసరి రమేష్,వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తే

# రాజకీయ తిరుగుబాటు తప్పదు

### - ఎంఆర్పీస్ మంథని నియోజకవర్గ ఇంచార్జీ -మంథని చందు



మంథని,సెప్టెంబర్ 20 మనం న్యూస్ : ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు తీసుకురాకపోతే కేంద్రం మీద యుద్ధమే అని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. మాదిగలను నమ్మించి మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ఆటలు సాగవు అని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించే పక్రియను జాప్యం చేయడం ద్వారా రిజర్వేషన్లను గత డెబ్బై ఐదు ఏండ్లుగా ఏక పక్షంగా దోచుకుంటున్న దోపిడీదారులకు బిజెపి కొమ్ముకాస్తుందని ధ్వజమెత్తారు. ముప్పై ఏళ్ళుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన బిజెపి ప్రస్తుతం మెజారిటీతో కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఎందుకు పార్లమెంట్ లో బిల్లు పెట్టడం లేదో సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ బుధవారం నుండి ప్రారంభం కాబోతున్న పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం పెట్టాలని డిమాండ్ చేస్తూ మంథని నియోజకవర్గ లో ఎమ్ఎస్పి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ప్రధానమంత్రి ఇచ్చిన మాటకే విలువలేకపోతే ఈ దేశాన్ని పాలించే నైతిక అర్హత బిజెపికి లేదని అన్నారు. అయిదు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు హైదరాబాద్ లో ఉన్న అమిత్ షా ఎస్సీ వర్గీకరణ మీద మాట్లాడకుండా వెళ్లిపోవడం మాదిగల హృదయాను తీవ్రంగా గాయపరిచిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేయడం జరిగితే బిజెపి మీద మాదిగలు రాజకీయ తిరుగుబాటు చేస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. సీడబ్ల్యూసీలో ఎస్సీ వర్గీకరణ మీద తీర్మానం చేయకుండా కాంగ్రెస్ మరొకసారి మాదిగల పట్ల వ్యతిరేకతను చాటుకుందని అన్నారు. మాదిగల ఓట్ల కోసం చేసే కపట రాజకీయాలు ఇకపై సాగవు అని అన్నారు. పార్లమెంట్లో మహిళ,బిసి రిజర్వేషన్ బిల్లుల మీద మాట్లాడాలని ఎంపిల చెత మాట్లాడిస్తున్న కేసీఆర్ ఎస్సీ వర్గీకరణను విస్మరించి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన బిఆర్ఎస్ నాయకులు ఓట్ల కోసం తమ ఇళ్ళ కోసం తమ ఇళ్ళలకు రావద్దని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి మంథని నియోజకవర్గ ఇంచార్జీ మంథని చందు,ఎంఎస్పి మంథని మండల్ అధికార ప్రతినిధి మంథని లింగయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు సింగారపు సుధాకర్,ఎంఎస్పి టౌన్ కార్యదర్శి కల్వాలా లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుంది

### పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి



ఎలిగేడు,సెప్టెంబర్ 20 మనం న్యూస్ : పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు నిరంతరం పార్టీ అండగా నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్‌పల్లి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దుర్గం త్రిమూర్తి ఇటీవల మరణించగా,బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాదబీమా ద్వారా మంజూరైన రూ.2 లక్షల విలువ గల చెక్కును రాష్ట్ర మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు బుధవారం కార్యకర్త తండ్రి నర్సయ్యకు ఎమ్మెల్యే దాసరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ కార్యకర్తలను,వారి కుటుంబాలను కంటికి రెప్పలా పార్టీ కాపాడుకుంటుందన్నారు. త్రిమూర్తి గతంలో మరణించగా,పార్టీ సభ్యత్వం ఉన్న దృష్ట్యా రూ.2 లక్షల బీమా వర్తించడంతో ఆపద సమయంలో వారి కుటుంబానికి చెక్కును అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తానిపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ పర్సన్ మండిగ రేణుక రాజనర్సు,మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి,ఏఎసిఎస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాడ కొండాల్‌రెడ్డి,సర్పంచ్ గోపు విజేందర్‌రెడ్డి, ఎంపిటిసి ప్రేమలత కమలాకర్‌రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల వివక్ష చూపడం సరికాదు

### మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### డిస్ట్రిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్




సుల్తానాబాద్,సెప్టెంబర్ 20 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో రప తలపెట్టిన సమ్మె సుల్తానాబాద్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెశిబిరాన్ని బుధవారం ఏఐటియుసి పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సక్రెటరీ కడారి సునీల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు ఇంతవరకు అమలుచేయకుండా కేవలం జీఓలకే పరిమితం అయ్యారని ప్రభుత్వ పాలనపై ధ్వజమెత్తారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు రాగి జావా పోయాలని,దసరా నుండి టిఫిన్ పెట్టాలని ఆదేశాలు జారీ చేయడం విడ్డూరంగా వింతగా హాస్యాస్పందంగా ఉందన్నారు. పెండింగ్ బిల్లులు రావు పెంచిన వేతనాలురావు అప్పుల మీద అప్పులు చేసి కార్మికులు అప్పులు ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వం కనికరించకుండా మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల వివక్ష చూపడం సరికాదని వెంటనే సమాన పనికి వేతనం చెల్లిస్తూ పెండింగ్ బిల్లులు అమలుచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరవధిక సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు తోడేటి లావణ్య, లీలావతి,రత్నమాల,లక్ష్మి,హలిమా,శారధ,విజయ,సాయిశృతి,రజిత,లింగయ్య, గుర్రం సాయి,మొండయ్య, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

## హామీలను అమలు చేసిన ఘనత

# కెసిఆర్ ప్రభుత్వానిదే



**: మంత్రి ప్రశాంత్ రెడ్డి**

**- పడగల్‌లో డబుల్ బెడ్ రూంల సముదాయం ప్రారంభం**

భీంగల్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): ఆచరణకు సాధ్యం కాని వాగ్దానాల జోలికి వెళ్లకుండా ప్రజలకిచ్చిన హామీలను తుచ తప్పకుండా అమలు చేసి చూపిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామంలో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ల సముదాయాన్ని బుధవారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అట్టహాసపంగా ప్రారంభించారు. లబ్ధిదారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి పాలు పొంగించారు. నూతన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకే సముదాయంలో అన్ని వసతులతో 96 రెండు పడక గదుల ఇళ్లను నిర్మించగా, వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 2బీహెచ్ కె సముదాయానికి కేసీఆర్ కాలనీగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు, గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ పథకంలో ఎలాంటి పైరవీలకు తావులేకుండా, పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. 2బీహెచ్ కె నిర్మాణాల కోసం రూ. 6.29 కోట్లు వెచ్చించామని, అన్ని వసతులతో కాలనీ సుందరంగా రూపొందిందని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే ప్రాంగణంలో అందుబాటులో ఉన్న స్థలంలో త్వరలోనే మరో 32 డబుల్ బెడ్ రూం ఇళ్లను కట్టించి రెండవ విడతగా అర్హులకు అందిస్తామని ప్రకటించారు. సొంత జాగా కలిగి ఉన్న మరో 62 మందికి గృహలక్ష్మి పథకం కింద రూ. మూడు లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల సాకారం చేస్తామని భరోసా కల్పించారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో పేదవారికే ప్రాధాన్యత తప్ప, పైరవీలకు ఏమాత్రం అవకాశం ఉండదని మంత్రి స్పష్టం చేశారు. మలివిడత ఉద్యమం





సందర్భంగా ఎంతో బలవంతులైన తెలంగాణ వ్యతిరేక శక్తులను ఎదుర్కొని ఉద్యమనేత కేసిఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్న ఆకాంక్షతో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి కొంత ఆలస్యమైనప్పటికీ అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఏమాత్రం వెరవకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ అసాధ్యాలను సైతం సుసాధ్యం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు, ఎస్సారెస్పీ రివర్స్ పంపింగ్ నిర్మాణాలే ఇందుకు నిదర్శనం అని మంత్రి ఉదహరించారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, ఆసరా పెన్షన్ల పంపిణీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, బీడీ కార్మికులకు పెన్షన్ వంటి పథకాలు తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పాలనకు అద్దం పడుతున్నాయని అన్నారు. రైతు బంధు పథకం కింద రూ. 73 వేలు కోట్ల నిధులను, రైతు రుణమాఫీ కింద రూ. 36 వేల కోట్ల నిధులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఒక్క పడగల్ గ్రామంలోనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కోసం తెలంగాణ ప్రభుత్వం 71 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని వివరించారు. గ్రామంలోని 1090 మంది లబ్ధిదారులకు ఆసరా పథకం కింద 16.19 కోట్ల రూపాయల పెన్షన్లు, కల్యాణలక్ష్మి పథకం ద్వారా 187 మందికి కోటీ 76 లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 152 మందికి 74.85 లక్షలు, రైతు బంధు కింద 10.46 కోట్ల రూపాయలను అందించడం జరిగిందని వివరించారు. ఇంకనూ ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే, వారికి కూడా తరతమ భేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరిగా లబ్ది చేకూరుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు వాస్తవాలను గుర్తించి, అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్న కేసీఆర్ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఓ సింహాచలం, డీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్, ఆర్ అండ్ బీ ఎస్.ఈ రాజేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వర్షిణి రాజ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌తో జిల్లా అధికారుల భేటీ



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథితో జిల్లా ఉన్నతాధికారులు బుధవారం భేటీ అయ్యారు. పొరుగునే ఉన్న నిర్మల్ జిల్లా బాసరలో గల ట్రిపుల్ ఐ.టీలో ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రేరణ కల్పించే కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ బుధవారం బయలుదేరి వెళ్తూ, మార్గమధ్యంలో గల నిజామాబాద్ రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహంలో కొద్దిసేపు బస చేశారు. ఈ సందర్భంగా ఆయనకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, అదనపు డీసీపీ జయరాం, జెడ్పి సీఈఓ గోవింద్ తదితరులు స్వాగతం పలికి కమిషనర్ పార్థసారథితో భేటీ అయ్యారు. పలు అంశాలపై జిల్లా అధికారులతో చర్చించిన కమిషనర్, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గెస్ట్ హౌజ్ కు చేరుకున్న కమిషనర్ పార్థసారథి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం బాసర ట్రిపుల్ ఐ.టీ లో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

## ఎమ్మార్పీఎస్ దీక్షలకు వికలాంగుల హక్కుల పోరాట సమితి మద్ధతు



బోధన్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ బోధన్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కమిటి అధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన దీక్షలకు మద్దతుగా బుధవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు దీక్షలో పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోఅంబేద్కర్ చౌరస్తాలో 5వ రోజు కొనసాగుతున్న దీక్షలో గుర్రాల విహెచ్పిఎస్ బోధన్ పట్టణ అధ్యక్షులు అబ్బయ్య,చాకలి సాయిలు,పద్మశాలి గంగాధర్ పంతులు,ముదిరాజ్ రుకుమవ్వ, కురుమే పోశెట్టి,కుమ్మరి సాయిబాబా, నీరడీ పద్మ మాల, బోయి సాయిలు,రెడ్డిక సవిత, బోయ రాజశేఖర్ లతో పాటు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి గారి భూమయ్య మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ మాదిగ,పట్టణ అధ్యక్షులు అబ్బయ్య మాదిగ పాల్గొన్నారు.